# పర్యావరణహితంకై వివేకానంద మెడికల్ సెంటర్ లో కొలువుదీరిన మట్టి గణపతులు

**-మట్టి గణపతి ప్రతిమను పూజించడం శుభప్రదం- పర్యావరణహితం.!**

**-భారతీయ సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకే అధిక ప్రాధాన్యత.!**





**భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ మాట్లాడుతూ**

హయత్ నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ లో వివేకానంద మెడికల్ సెంటర్ లో గత 10 సంవత్సరాలుగా మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం.! అని నగర యువతలో ప్రతి కాలనీ కమిటీ లో అవగాహన తీసుకొస్తూ.! మట్టి గణపతి ప్రకృతి హితమే పండగల పరమార్ధం అంటూ పర్యావరణానికి హాని కలిగించే చర్యలను వ్యతిరేకిస్తూ ప్రతి సంవత్సరం పుస్తకాల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారాలు నిర్వహిస్తూ మట్టి గణపతి ప్రతిమలనే నెలకొల్పేలా కృషి చేస్తున్న భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్, వివేకానంద మెడికల్ సెంటర్ సిబ్బంది

మట్టి గణపతి.. ప్రకృతిహితమే పండగల పరమార్ధం. ఇక భారతీయ సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకే అధిక ప్రాధాన్యత ఉంది. పండగుల వెనుకున్న లక్ష్యం కూడా ఇదే. పురాతన కాలం నుంచి భారతీయుల పండగల వెనుక పరమార్ధం కూడా ఇదే. నేల-నీరు, చెట్టు - పుట్ట తదితర ప్రకృతి శక్తుల ఆరాధన మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతూ వస్తోంది. ఇక, వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం.!

# రాచకొండ ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చెయ్యాలి సిపిఎం సంతకాల సేకరణ

**సంతకం చేసి మద్దతు తెలిపిన రెడ్ స్టార్ సింగర్ సుక్క రాంనర్సయ్య**



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నారాయణపూర్ మండలానికి సాగునీరు కావాలని శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి రాచకొండ ఎత్తిపోతల పథకానికి నిధులను మంజూరు చేసి వెంటనే విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు,

**సంతకాల సేకరణకు మద్దతు తెలిపిన రెడ్ స్టార్ సింగర్ సుక్క రాంనర్సయ్య**

నారాయణపూర్ మండల ప్రాంత ప్రజలు

కేవలం వర్షాధార మీదనే ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు. దీనివలన ప్రతి ఐదు సంవత్సరాలకు, నాలుగు సంవత్సరాలకు కరువేర్పడి రైతులు వేసిన పంటలు పెట్టిన పెట్టుబడి ఎలక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని వ్యవసాయ కార్మికులకు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని తెలిపారు. శివన్న గూడెం ప్రాజెక్టును పూర్తి చేసి రాచకొండ ఎత్తిపోతల పథకానికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు రెడ్ స్టార్ సింగర్ సుక్క రాంనర్సయ్య

# లయన్స్ క్లబ్, డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత సేవలు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 22

క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడటంతో పాటు శరీరానికి అవసరమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడం ఎంతో ముఖ్యమని యాదాద్రి భువనగిరి జిల్లా డీఎంహెచ్ఓ ఎం. మనోహర్ తెలిపారు. చౌటుప్పల్ లోని సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా అధ్యక్షతన, చౌటుప్పల్ డాక్టర్స్ అసోసియేషన్, బద్దం లింగారెడ్డి సౌజన్యంతో టీబీ బాధితులకు చౌటుప్పల్ మండల కేంద్రంలో శనివారం రోజున పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఎంహెచ్ఓ మనోహర్ మాట్లాడుతూ.. నిరుపేద టీబీ రోగుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి పౌష్టికాహారం అందించడం అభినందనీయమన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో పోలియోను ఏ విధంగా నిర్మూలించామో, సమిష్టి కృషి ద్వారా టీబీ రహిత సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ వంశీ, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, ట్రస్టు కార్యదర్శి మోగుదాల రమేష్ గౌడ్, కోశాధికారి గోశిక కరుణాకర్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎండి అత్తర్ పాషా, చౌటుప్పల్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరావు, డాక్టర్ అవ్వారి శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ కాటంరాజు, దాచేపల్లి రాజు గుప్తా, బత్తిని రఘు గౌడ్, బద్దం లింగారెడ్డి, కాసుల వెంకటేశం, వేముల నరసింహ, కొసనం రాంరెడ్డి, కటకం ప్రశాంత్, నాంపల్లి రమేష్, లక్ష్మణ్ గౌడ్, సిలివేరు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సగరులను బిసి ఎ లో చేర్చే వరకు ఉద్యమిస్తాం.!

**-త్వరలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ**

**-సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర**



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో సగరులను బిసి డి నుంచి బిసి ఎ లోకి మార్చే వరకు ఉద్యమిస్తామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర స్పష్టం చేశారు. అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని అంబటిపల్లి గ్రామం సగర సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సగర భగీరథ మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ సగరుల జీవితాలు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నచందంగా మారాయని, గత చరిత్ర చాలా గొప్పగా ఉందని చెప్పుకొని మురువాలో లేదా ఆర్థికంగా చతికిల పడి పేదరికంలో మ్రగుతున్నామో చెప్పుకొని బాధపడాలో అర్థం కావడం లేదని అన్నారు. గతంలో స్వర్గీయ ఎన్. టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సగరులను బిసి డి నుంచి బిసి ఎ లోకి మారుస్తూ నిర్ణయం తీసుకొని జి ఓ 166 ను విడుదల చేయగా తరువాత ప్రభుత్వాలు, పాలకులు తమను తిరిగి బిసి డి లోనే కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పేదరికం అడ్డు కావడంతో విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో తమ జాతి వెనుకబాటుకు లోనవుతూ వస్తుందని ఆరోపించారు. త్వరలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ నిర్వహించి సగరుల చైతన్యాన్ని ప్రభుత్వాలకు తెలియజేస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అంబటి పల్లి గ్రామ సగర సంఘం అధ్యక్షుడు వేముల లింగస్వామి సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పోతుల శ్రీనివాసులు సగర, జిల్లా ఇంచార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రామ సర్పంచ్ జమ్ముల శ్రీవాణి హన్మంత్ రెడ్డి, రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు మొల్ల బాబు సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పడకంటి వివేకానంద సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సుధాకర్ సగర, కోశాధికారి పడకంటి రాజు సగర, జిల్లా మాజీ కన్వీనర్ అతినారపు తిరుపతయ్య సగర, అంబటి పల్లి సంఘం ప్రధాన కార్యదర్శి అతినారపు బాబు సగర తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 22

బాధితులకు ముందస్తు ప్రభుత్వ నోటీసులు ఇవ్వకుండా, ప్రైవేట్ వ్యక్తితో దౌర్జన్యంగా భూ సర్వే నిర్వహించిన సర్వేయర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం లోని గ్రామం తంగడపల్లి కి చెందిన మైలారం రాఘవేంద్ర శనివారం ఆర్‌డీఓకు ఫిర్యాదు చేశారు.?బాధితుడి కథనం ప్రకారం తంగడపల్లి గ్రామ శివారులో మైలారం నరసింహ, పద్మలకు ఆరెకరాల భూమి ఉంది. వారి భూమికి ఆనుకుని ఉన్న మాదిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు సర్వే కోసం రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే, పక్కన ఉంటున్న రైతులకు ఎలాంటి ముందస్తు సమాచారం, ప్రభుత్వ నోటీసులు ఇవ్వకుండానే వెంకటరమణ అనే ప్రైవేట్ వ్యక్తి తాను 'అసిస్టెంట్ సర్వేయర్'నని చెప్పుకుంటూ శనివారం పొలం వద్దకు వచ్చి హద్దురాళ్లు పాటేందుకు ప్రయత్నించారు. సమాచారం లేకుండా సర్వే చేయడంపై బాధిత రైతు ప్రశ్నించగా,ఆయనను దౌర్జన్యంగా పక్కకు నెట్టివేసి హద్దులు నాటారు.?సమాచారం అందుకున్న రైతు కుమారుడు రాఘవేంద్ర అక్కడికి చేరుకుని అనుమతి పత్రాలు చూపించాలని నిలదీయడంతో సదరు వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. అధికారులు వెంటనే స్పందించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రైవేట్ వ్యక్తులతో సర్వే చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆర్‌డీఓను వేడుకున్నారు.



# జర్నలిస్ట్‌పై ఆర్టీసీ డ్రైవర్ దాష్టీకం:

**వ్యాలిడ్ పాస్ ఉన్నా బలవంతంగా టికెట్ జారీ**

**--- డిఎంకి ఫిర్యాదు చేసిన రాజ్ న్యూస్ రిపోర్టర్ సంకోజు మణికంఠ**

దేవరకొండ, ఆగస్టు 21 వార్త మిర్రర్:::::చెల్లుబాటు అయ్యే జర్నలిస్ట్ బస్ పాస్ ఉన్నప్పటికీ ఆర్టీసీ సిబ్బంది దౌర్జన్యంగా ప్రవర్తించి టికెట్ ఛార్జీ వసూలు చేసిన సంఘటన దేవరకొండ డిపో పరిధిలో చోటుచేసుకుంది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... రాజ్ న్యూస్ దేవరకొండ నియోజకవర్గ రిపోర్టర్ సంకోజు మణికంఠ ఈరోజు (శుక్రవారం) మాల్ నుండి దేవరకొండకు వ డిలక్స్ బస్సులో ప్రయాణించారు. ఈ క్రమంలో తన వద్ద ఉన్న ప్రభుత్వం జారీ చేసిన "డిస్ట్రిక్ట్ జర్నలిస్ట్ పాస్"ను డ్యూటీలో ఉన్న బస్సు డ్రైవర్/సిబ్బందికి చూపించారు. అయితే, జర్నలిస్ట్ ఉచిత పాస్ నియమాలపై తనకు అవగాహన లేదని, 1/3 వంతు టికెట్ తీసుకోవాల్సిందేనని డ్రైవర్ దౌర్జన్యంగా మాట్లాడారు.జర్నలిస్ట్ ఎంత చెప్పినా వినకుండా బలవంతంగా పాస్ నంబర్ నమోదు చేసి రూ. 50/- టికెట్ ఇష్యూ చేశారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం అందించిన గుర్తింపు కార్డును తిరస్కరించడమే కాకుండా, ప్రయాణికుడి పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సదరు ఆర్టీసీ సిబ్బందిపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మణికంఠ దేవరకొండ డిపో మేనేజర్ (ఐవీ) కి రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు.జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ప్రయాణ హక్కును కాలరాసే విధంగా ప్రవర్తించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ సిబ్బందికి జర్నలిస్ట్ పాస్సుల నిబంధనలపై అవగాహన కల్పించాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

# సింగపూర్ పర్యటనకు ఏపీ బెస్ట్ టీచర్లు...

ప్రత్యేక శిక్షణ కోసం సింగపూర్‌కు పంపింది. ఈ బృందం సింగపూర్ పర్యటనకు వెళ్లడం పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఉపాధ్యాయులు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్‌లో ఐదు రోజుల పాటు జరిగే ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆధునిక బోధన పద్ధతులు, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనను (క్రిటికల్ థింకింగ్) పెంపొందించడం, విద్యార్థి కేంద్రిత బోధన వంటి అంశాలపై వీరికి లోతైన అవగాహన కల్పించనున్నారు. ప్రపంచ స్థాయి ఉత్తమ విద్యా విధానాలను నేర్చుకుని, వాటిని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మంత్రి లోకేష్ వివరించారు."ఉపాధ్యాయులు అభివృద్ధి చెందితేనే తరగతి గది రూపాంతరం చెందుతుంది" అనే బలమైన ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఈ అంతర్జాతీయ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల నైపుణ్యాలు మెరుగుపడి, రాష్ట్ర విద్యా వ్యవస్థ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'పది' రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తులకు 7 వరకు గడువు

ఎస్ఎస్‌సీ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రీకౌంటింగ్‌కు రూ .500, రీ--వెరిఫికేషన్‌కు సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి జవాబు పత్రాలను రీ--వెరిఫికేషన్ కోసం పాఠశాల లాగిన్‌తో పాటు వాట్సప్ గవర్నెన్స్(మన మిత్ర)ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవడానికి వీలు కల్పించినట్టు తెలిపారు.

# ఎగ్జిట్ పోల్స్ వెనుక కుట్ర

అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ 200కు పైగా సీట్లు గెల్చుకోవడం తథ్యమని మరోసారి ధీమా వ్యక్తం చేశారు. ఆమె శనివారం పార్టీ నేతలు, కార్యకర్తలు, కౌంటింగ్ ఏజెంట్లతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పని చేశారంటూ వారిని ప్రశంసించారు. టీఎంసీ గెలుపును ఎవరూ ఆపలేరని ఉద్ఘాటించారు. కచ్చితంగా 200 సీట్లకుపైగా సొంతం చేసుకోబోతున్నామని వెల్లడించారు. స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేయడానికి ఎగ్జిట్ పోల్స్‌ను ఒక సాధనంగా వాడుకుంటున్నారని మమతా బెనర్జీ మండిపడ్డారు. 2021, 2024లోనూ ఇలాంటి కుతంత్రమే సాగించారని దుయ్యబట్టారు. ఇప్పుడు కూడా అదే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. బెంగాల్‌లో భారీగా కేంద్ర బలగాలను మోహరించడాన్ని, బలగాల దుందుడుకు వైఖరిని తప్పుపట్టారు. ఇది తమ పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న క్రూరత్వంగా అభివర్ణించారు. ఓటర్లను, ముఖ్యంగా మహిళలను భయపెట్టడానికి బీజేపీ కేంద్ర బలగాలను వాడుకుంటోందని టీఎంసీ ప్రధాన కార్యదర్శి, డైమండ్ హార్బర్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. జవాన్లు ప్రతి గ్రామంలోకి, వీధిలోకి వెళ్లి మహిళలపై దాడి చేశారని, పిల్లలను కూడా వదల్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీడియాలోని ఒక వర్గం కూడా వారికి సహకరిస్తోందని విమర్శించారు. ఇదిలా ఉండగా, వర్చువల్ భేటీ ముగిసిన తర్వాత మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాల, వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ

## అనాధ పిల్లల, వృద్ధుల ముఖాల్లో చిరునవ్వే మా లక్ష్యం- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్




మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

ఎల్ బి నగర్ వనస్థలిపురం లో కృష్ణ గోపాల్ సేవ సమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాల విద్యార్థులకు విద్యాశ్రమంలోని వృద్ధులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వంశీకృష్ణ జన్మదినం సందర్భంగా ఉదయం విద్యాశ్రమాల్లో వృద్ధులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమెరికా నివాసి నిఖిల్ రెడ్డి సహకారంతో మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అంబల నివాసి మానవు అగర్వాల్ జన్మదిన సందర్భంగా అనాధ పాఠశాలలో 300 మంది విద్యార్థులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

### డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ

మీ ఇంట్లో పుట్టినరోజు ఆనందం మరెందరో ఆకలితో ఉన్న అనాధల కడుపు నింపినప్పుడు వచ్చే ఆనందానికి అసలైన అర్థం సేవ అని అన్నారు. మన ప్రతి సంతోషాన్ని పదిమందితో పంచుకోవడం, అవసరంలో ఉన్న వారితో పంచుకోవడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు అని అన్నారు. మీ ఈ చిన్న సహాయం ఎవరి జీవితంలోనైతే పెద్ద చిరునవ్వును తీసుకురాగలదో అదే మానవసేవే- మాధవసేవ అని అన్నారు. మా కృష్ణ గోపాల్ సేవా సమితి లక్ష్యం కూడా అదేనని తెలిపారు




# రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడి రేసులో సామిడి గోపాల్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగష్టు 22 -( మన వార్త మిర్రర్ ) :- కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జిల్లా కొత్త అధ్యక్షులు నియామకాంపై అభిప్రాయసేకరణ మరియు బైయోడేటా తీసుకొనే కార్యక్రమం జెరిగింది ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సెక్రటరీ మోహన్ అబ్జార్వర్స్, టూరిస్ట్, చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యే రాగమయి, శ్రీనివాస్ రావు విచ్చేసారు వారితిపాటు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచన్న గారి లక్ష్మా రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ ఎల్ బి నగర్ ఇంచార్జి మధు యాష్ కి గౌడ్ హాజరైయారు అనంతరం టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు. సామిడి గోపాల్ రెడ్డి తన బైయోడేటాను ఇంచార్జి లకు అందిస్తూ కాంగ్రెస్ పార్టీలో 26సంవత్సరాల అనుభవాన్ని మరియు నేను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమం లో ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 కాంగ్రెస్ నాయకులు జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మాజీపేట్ లో శ్రీ చిన్న జీయర్ స్వామివారి శ్రీరామ హృదయ కలశ యాత్ర



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, ఉపసర్పంచ్ కాయితి సంజీవులు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కు శ్రీరామ కలశం, ఉపసర్పంచ్ కు శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు చిలుకమర్రి శ్యామసుందరాచార్యులు, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరుగాలనీ, దేశద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం ధర్మపాలకులు రక్షించబడాలని కొనసాగుతున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర ధర్మాజీపేట కు రావడం అదృష్టమని అన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి, కలశంలో శ్రీరామ అనిపిస్తూ అక్షింతలు వేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో మారంపెల్లి గంగాధర్, కొత్తకొండ శ్రీనివాస్, మ్యాకల సరిత, జోగిన్ పెల్లి సుకన్య, సుప్రజ, మెండె గీత, వాకిటి సరిత, నిమ్మల లక్ష్మి, వాకిటి అక్షయ, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లాయిపల్లి పిల్ల కాలువ సర్వే రెండవ రోజు పూర్తి.....

## రైతుల భూముల్లో మార్కింగ్..
## మాజీ సర్పంచ్,కాయితి రమేష్ గౌడ్,
## మాజీ ఎంపీటీసీ,బద్దం కొండల్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 22చౌటుప్పల్ మండలం గ్రామం పెద్దకొండూరు చెరువుకు పిల్లాయిపల్లి పిల్ల కాలువ ద్వారా సాగునీరు అందించే లక్ష్యంతో కాలువ సర్వే పనులు చేపట్టారు. జిబ్లక్‌పల్లి నుంచి పెద్దకొండూరు చెరువు వరకు కాలువ మార్గాన్ని సర్వే చేయడంతో పాటు,రెండో రోజు మసీదుగూడెం నుంచి జిబ్లక్‌పల్లి వరకు కాలువ సర్వేను పూర్తి చేశారు.సర్వేలో భాగంగా రైతుల భూముల్లో కాలువకు సంబంధించిన ప్రాంతాలను గుర్తించి మార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు. కాలువ నిర్మాణానికి సహకరిస్తూ తమ భూములను అందించేందుకు ముందుకు వస్తున్న రైతులకు పెద్దకొండూరు మాజీ సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రైతుల సహకారంతో కాలువ పనులు త్వరితగతిన పూర్తయి, పెద్దకొండూరు చెరువుకు సాగునీరు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

# నవదుర్గ అమ్మవారి శక్తి పీఠంలో సమరసతా వేదిక ఆధ్వర్యంలో రక్షబంధన్






వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 22

వరలక్ష్మి (శ్రావణ) శుక్రవారం సందర్భంగా నవదుర్గా సేవా సమితి వారు జగిత్యాల పట్టణం గోవిందపల్లి లోని అమ్మవారి శక్తి పీఠంలో ఏర్పాటు చేసిన కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని పూజానంతరం సమరసతా వేదిక చేస్తున్న కార్యక్రమాలను వివరించి "రక్షాబంధన్"కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో దాదాపు 1000 మంది వరకు భక్తులు పాల్గొనగా అందులో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మనం ఈ రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కమిటీ సభ్యులందరూ కూడా అవకాశం కల్పించి సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ సంయోజక్ చిట్ల గంగాధర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరపు లచ్చన్న, కార్యదర్శి సోమిరెడ్డి భూమిరెడ్డి, పట్టణ కార్యదర్శి పుప్పాల రాజేష్, కార్యకర్తలు నలువాల రాజశేఖర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గోసంగి కుల సంఘ నాయకులకు ఘనంగా సన్మానం

## సన్మానించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 22

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కటుకం రవీందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి, గోసంగి కుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కమిటీ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు నేరళ్ళ వినోద్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలమడుగు రమేష్, జిల్లా అధికార ప్రతినిధిగా మొలుగు వెంకటేష్ ల ను జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం సంఘానికి నిస్వార్థంగా సేవ చేసి సంఘాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని నూతన నాయకులకు సలహాలు సూచనలు ఇచ్చారు.

## మత్స్య సహకార సంఘం నూతన కార్యవర్గానికి సన్మానం

రాయికల్ పట్టణంలో రాయికల్, చెర్ల కొండాపూర్ గ్రామ మత్స్య సహకార సంఘం ఏకగ్రీవం అయిన సందర్భంగా అధ్యక్షులు, ఉప అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ని మర్యాద పూర్వకంగా కలువగా, నూతన మత్స్య సహకార సంఘ సభ్యులను శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన దావ వసంత సురేష్. ఈ కార్యక్రమం లో రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, మండల అధ్యక్షుడు బర్కశీ మల్లేష్, కౌన్సిలర్ లు రాకేష్ నాయక్, నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరంపెల్లి రాణి సాయి కుమార్, గోసంగి కుల అధ్యక్షులు మహేష్ తెరాస నాయకులు రామచంద్రం, గంగారెడ్డి యూత్ నాయకులు రాంప్రసాద్, మహేందర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# సంస్థాన్ నారాయణపురం మండల బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 22( వార్త మిర్రర్): భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శక్తి కేంద్ర ప్రభారీలు, ప్రముఖులు, రాష్ట్ర,జిల్లా మరియు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పార్టీ బలోపేతం,భవిష్యత్ కార్యాచరణపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా బీజేపీ వివిధ మోర్చాల మండల అధ్యక్షుల పేర్లను ఖరారు చేసి జిల్లా పార్టీకి పంపించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.అదేవిధంగా ఇటీవల పార్టీ బాధ్యతల నుంచి తొలగించబడిన ముగ్గురు నాయకులు పార్టీ నాయకత్వాన్ని,పార్టీని ఉద్దేశించి ప్రెస్‌మీట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసి, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన నేపథ్యంలో, జిల్లా అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి సూచనల మేరకు వారిపై తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మండల నాయకులందరూ తీర్మానించారు. ఈ తీర్మానాన్ని జిల్లా అధ్యక్షులకు పంపించాలని నిర్ణయించారు.మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించాలని సమావేశంలో మరో కీలక తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, ఓబీసీ మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర నరసింహ గౌడ్, వంగరి రఘు, జిల్లా



నాయకులు జక్కర్తి బిక్షం, ఆత్కూరి రాములు, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేష్, కార్యదర్శులు కోడూరు బీరప్ప, నర్రి నరసింహ, యువ మోర్చా మండల అధ్యక్షులు విస్కావుల గిరిబాబు గౌడ్, ఉపసర్పంచ్‌లు కట్కూరి భాస్కర్ గౌడ్, మెరుగు సైదులు, అలాగే కుకుడాల మహేందర్ రెడ్డి, నెల్లికంటి శ్రీశైలం, గూడెల్లి బాలరాజు, గజం భద్రయ్య, అంతటి సురేష్ గౌడ్, నెల్లికంటి నరసింహ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల్లో రాష్ట్ర స్థాయిలో యాదాద్రి భువనగిరి పోలీసులకు 4వ స్థానం

## డి.ఎస్.పి రవీందర్, ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్ లను అభినందించిన- జిల్లా ఎస్పీ



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి: డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు రాష్ట్ర స్థాయిలో 4వ స్థానం సాధించారు.డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టే చర్యలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు మరియు సమాజంలోని బలహీన వర్గాలను లక్ష్యంగా చేసుకుని నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి ఎస్ పి అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు. డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంలో నాయకత్వం వహిస్తూ విశేష కృషి చేసిన డి.ఎస్.పి రవీందర్ ను ప్రత్యేకంగా అభినందించారు.అలాగే, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన మరియు నివారణ చర్యల్లో ప్రశంసనీయమైన సేవలు అందించిన మోత్కూర్ ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లును అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.డ్రగ్స్ వ్యతిరేక అవగాహన మరియు నివారణలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా Eagle Force ,HŽ# sY¨ Additional DGP సందీప్ శాండిల్య చేతుల మీదుగా డి.ఎస్.పి రవీందర్ మరియు మోత్కూర్ ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.జిల్లా పోలీసులు డ్రగ్స్ ముప్పును అరికట్టేందుకు అవగాహన, నివారణ, చట్టపరమైన చర్యలు మరియు ప్రజల భాగస్వామ్యానికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తున్నారు. డ్రగ్స్ రహిత, సురక్షితమైన మరియు బలమైన సమాజ నిర్మాణం కోసం ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు."డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి" అనే సందేశంతో జిల్లా పోలీసులు తమ అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నారు.యాదాద్రి భువనగిరి పోలీసులు -- ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందంజలో!



# జిల్లెలగూడ లార్డ్స్ హై స్కూల్ లో ఘనంగా ప్రీ-ప్రైమరీ "వెజ్జీ డే" వేడుకలు





బాలాపూర్, మన వార్త మిర్రర్

జిల్లెలగూడ లార్డ్స్ హై స్కూల్ లో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం "వెజ్జీ డే" వేడుకలను ఉత్సాహభరితంగా, వినూత్నంగా నిర్వహించారు. చిన్నారులకు కూరగాయలు, రైతుల కృషి, ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను ఆహ్లాదకరమైన కార్యక్రమాల ద్వారా పరిచయం చేయడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశ్యం.ఈ సందర్భంగా చిన్నారులు రైతుల వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసిన "రైతు బజార్" లో విద్యార్థులు స్వయంగా కూరగాయల విక్రయదారులుగా మారి, వివిధ రకాల కూరగాయలను విక్రయించారు.స్కూల్ డైరెక్టర్ శ్రీమతి సిద్ధాల శ్రీలత రైతు బజార్‌ను ప్రారంభించారు. అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చిన్నారుల వద్ద నుంచి కూరగాయలను కొనుగోలు చేసి, వారిని ప్రోత్సహించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ అలరించింది.విద్యార్థులు కూరగాయల ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. అదేవిధంగా ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమం నిర్వహించగా, చిన్నారులు వివిధ కూరగాయలు, రైతుల వేషధారణలో అలరించారు.ఈ వేడుకల్లో భాగంగా తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా వెజిటబుల్ కార్వింగ్ (కూరగాయల చెక్కడం) పోటీ నిర్వహించారు. తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.

### యాజమాన్యం అభినందనలు

ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ, చిన్నారులకు పుస్తక జ్ఞానంతో పాటు జీవితానికి ఉపయోగపడే ఆచరణాత్మక విషయాలను పరిచయం చేయడం ఎంతో అవసరమని అన్నారు. రైతుల కృషి, కూరగాయల విలువ, ఆరోగ్యకరమైన ఆహారం గురించి చిన్న



వయసులోనే పిల్లలకు అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.వైస్ చైర్మన్ శ్రీ బెర్ల్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు సామాజిక అవగాహన పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను అభినందించారు.అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సిద్ధాల శ్రీలత విద్యార్థుల చురుకైన పాల్గొనడాన్ని, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. "ఆటలతో కూడిన అభ్యాసం ద్వారా చిన్నారులు విషయాలను మరింత ఆనందంగా, సులభంగా నేర్చుకుంటారు" అని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ శ్రీ ఎం.ఎల్. మారియన్ మాట్లాడుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తల్లిదండ్రులు అందించిన సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం పట్ల తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లలు రైతుల కష్టం, కూరగాయల ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన ఆహారం మరియు ప్రకృతితో అనుబంధం వంటి విలువైన విషయాలను ఆటపాటల ద్వారా నేర్చుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు."రైతును గౌరవిద్దాం -- కూరగాయలను ప్రేమిద్దాం --

ఆరోగ్యంగా జీవిద్దాం" అనే సందేశంతో లార్డ్స్ హై స్కూల్ నిర్వహించిన వెజ్జీ డే వేడుకలు అందరి ప్రశంసలు అందుకుంటూ విజయవంతంగా ముగిశాయి.



# ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీూజూ% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది.

దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసుకోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరిం చారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.

# టీమిండియా బ్యాటింగ్ సంక్షోభం..టెస్ట్ జట్టుకు సంజీవనిలా మారబోతున్న నలుగురు యంగ్ ప్లేయర్స్

భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారిస్తే అనేకమంది యువ ఆటగాళ్లు నిలకడగా భారీ పరుగులు చేస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఈ ఆటగాళ్లు కేవలం స్పిన్నర్లను మాత్రమే కాదు, వేగవంతమైన పేస్ బౌలింగ్‌ను కూడా తమ అద్భుతమైన టెక్నిక్, సహనంతో ఎదుర్కోగలరు. ఈ యువకులకు అవకాశం ఇస్తే, టీమిండియా బ్యాటింగ్ లైనప్‌కు కొత్త బలం చేకూరుతుంది. టెస్ట్ జట్టులో మార్పు తీసుకురాగల నలుగురు ముఖ్యమైన ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం 1. రవిచంద్రన్ స్మరణ్ కేవలం 22 సంవత్సరాల వయసులోనే రవిచంద్రన్ స్మరణ్ దేశవాళీ క్రికెట్‌లో పెద్ద పేరు సంపాదించుకున్నాడు.

# స్మృతి కాబోయేవాడితో ఉన్న ఈ అమ్మాయ్ ఎవరు.! పలాష్ ఇంత పెద్ద చీటరా.? వైరల్ ఫోటోలు



భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే ఇప్పుడు కొత్త ట్విస్ట్ బయటపడింది. భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో పెళ్లిని వాయిదా వేసుకున్నారు స్మృతి మంధాన. పెళ్లి కొడుకు తరపున వారు చెప్పినా ఆమె తండ్రి ఆరోగ్యమే ముఖ్యమని చెప్పడంతో.. పెళ్లి ఆగిపోయింది. అయితే అదేరోజు రాత్రి పలాశ్ ముచ్చల్ కూడా అనారోగ్యానికి గురవడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైరల్ ఇన్ఫెక్షన్, అసిడిటీ వల్ల అతడు ఇబ్బంది పడ్డాడని వైద్యులు వెల్లడించారు. చికిత్స అనంతరం పలాశ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. అయితే ఈ విషయానికి సంబంధించి పలాశ్ సోదరి పలాక్ ముచ్చల్ ఇన్‌స్టా వేదికగా స్టోరీ షేర్ చేశారు. 'స్మృతి మంధాన నాన్నగారికి అనారోగ్యం కారణంగా, మంధాన, పలాశ్ వివాహం ప్రస్తుతానికి ఆగిపోయింది. ఈ సమయంలో అందరూ ఇరు కుటుంబాల ప్రైవసీని గౌరవించాలని కోరుతున్నానంటూ పోస్ట్ చేశారు.

# ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?




ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కానీ విదేశీ టోర్నీలలో మాత్రం తన సత్తా చాటాడు. ఇది అటుంచితే కెప్టెన్ గా మాత్రం విఫలమయ్యాడు. ఆడిన 4 మ్యాచ్ లలోనూ ఓటమిపాలై.. పేలవ ప్రదర్శన కనబరిచింది. మరి ఆ స్టోరీ ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా. ఓ సారి లుక్కేయండి.ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?ప్రపంచంలోనే రిచ్చెస్ట్ క్రికెట్ లీగ్ అంటేనే ఠక్కున మైండ్‌లోకి వచ్చేది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్). ఈ లీగ్‌లో ఆడాలని ప్రతీ విదేశీ ప్లేయర్ ఉవ్విళ్ళూరుతుంటారు. అయితే ఇంగ్లాండ్ ప్లేయర్స్ మాత్రం కొంచెం డిఫెరెంట్. తమ దేశానికే ప్రాతినిధ్యం ఇస్తామని.. అదే మా ఫస్ట్ ప్రయారిటీ అంటూ వేలంలో అమ్ముడుపోయినా లీగ్ నుంచి అడ్డంగా వైదొలుగుతుంటారు. ఆ కోవకు చెందిన ప్లేయర్ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ జాసన్ రాయ్. ప్రస్తుతం ఐపీఎల్‌లో జాసన్ రాయ్‌పై రెండేళ్ల బ్యాన్ ఉంది. అయితే మనోడు విదేశీ లీగ్స్‌లో మాత్రం తన సత్తా చాటుతున్నాడు. ప్రస్తుతం అబుదాబీ వేదికగా టీ10 లీగ్ జరుగుతోంది. ఇందులో జాసన్ రాయ్ రాయల్ చాంప్స్ తరపున బరిలోకి దిగాడు. అంతేకాదు ఆ జట్టుకు సారథ్య బాధ్యతలు కూడా చేపట్టాడు. పలు మ్యాచ్‌లలో కెప్టెన్ ఇన్నింగ్స్‌లు ఆడాడు గానీ.. తన జట్టుకు విజయాలు అందించడంలో విఫలమయ్యాడు. మొత్తంగా ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 96 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతడి స్ట్రైక్ రేటు 162.71గా ఉంది. ఈ విధ్వంసకర ఓపెనర్ బ్యాట్‌తో తన ప్రతాపం చూపించినా.. కెప్టెన్‌గా విఫలమయ్యాడు. రాయల్ చాంప్స్ ఆడిన 4 మ్యాచ్‌లలో అన్నింటా ఓడిపోయి.. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. కాగా, జాసన్ రాయ్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే.

# మా దగ్గర కోచ్ ఉద్యోగం ఖాళీ లేదు.. గౌతమ్ గంభీర్ కోచింగ్ పై ఐస్‌లాండ్ క్రికెట్ దారుణమైన సెటైర్



భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %శ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %శ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. మా కోచ్ చాలా మంచివారు. మా జట్టు 2025లో 75% మ్యాచ్‌లు గెలిచింది అని వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. గంభీర్ టెస్ట్ సమస్యలు ఇప్పుడు దేశంలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా జోక్‌గా మారాయని ఈ పోస్ట్ స్పష్టం చేసింది.2024 మధ్యలో భారత జట్టు కోచ్‌గా గంభీర్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి అతని టెస్ట్ రికార్డు ప్రశ్నార్థకంగా మారింది. అతని కోచింగ్‌లో భారత్ 12 ఏళ్లలో మొదటిసారిగా స్వదేశంలో న్యూజిలాండ్‌పై 0-3 వైట్‌వాష్‌తో ఓడిపోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని 1-3 తేడాతో కోల్పోయింది. గణాంకాలు చూస్తే గంభీర్ ఆధ్వర్యంలో ఆడిన 18 టెస్ట్ మ్యాచ్‌లలో భారత్ కేవలం 7 విజయాలు, 9 ఓటములు నమోదు చేసింది. ప్రస్తుతం సౌతాఫ్రికా సిరీస్‌లో కూడా దాదాపు ఓటమి అంచున ఉంది. ఈ వరుస ఓటములకు కారణం సరైన ఆటగాళ్ల ఎంపిక లేకపోవడం, గందరగోళమైన వ్యూహాలు, బ్యాట్స్‌మెన్ల దూకుడు ఆట అని విమర్శకులు ఆరోపిస్తున్నారు. స్వదేశంలో, విదేశాల్లో జట్టు పదేపదే తక్కువ స్కోర్‌లకే ఆలౌట్ అవ్వడం, అలాగే స్థిరమైన ఫలితాలు రాకపోవడం గంభీర్ కోచింగ్ సామర్థ్యంపై సందేహాలను పెంచుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌లో గంభీర్ రికార్డు అంత బాగోలేకపోయినా, వన్డే, టీ20 ఫార్మాట్‌లో మాత్రం అతని కోచింగ్ అద్భుతంగా పనిచేసింది. అతని ఆధ్వర్యంలో భారత్ కేవలం తొమ్మిది నెలల వ్యవధిలో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ టైటిళ్లను గెలుచుకుంది. ఈ టైటిల్ విజయాలు, టెస్ట్ వైఫల్యాలపై వచ్చిన విమర్శలను కొంతవరకు తగ్గించాయి.